మొబైల్ ఫోన్‌కు ఏపీకే ఫైల్

ఓపెన్ చేస్తే రూ.11 లక్షలు మాయం



బాధితుడు పోలోజు రామేశ్వర్

జనగామ రూరల్, ఆగస్టు 9: మొబైల్ ఫోన్‌కు వచ్చిన ఫైల్‌ను ఓపెన్ చేస్తే అకౌంట్ నుంచి రూ.11 లక్షలు మాయం అయ్యాయి. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన పోలోజు రామేశ్వర్ అనే వ్యక్తి వాట్సాప్‌కు ఈ నెల 8న యూనియన్ బ్యాంక్ అప్‌డేట్ అంటూ ఏపీకే ఫైల్

» మిగతా 8వ పేజీలో...

విద్యార్థులు సన్మార్గంలో నడవాలి..

- చదువే లక్ష్యంగా ముందుకు సాగాలి
- ర్యాగింగ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
- వెస్ట్‌జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రాజమహేంద్ర నాయక్

జఫర్‌గడ్, ఆగస్టు 9: విద్యార్థులు చెడు మార్గాల్లో పయనించి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వెస్ట్‌జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సూచించారు. ర్యాగింగ్, డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జఫర్‌గడ్ ఆదర్శ పాఠశాల/కళాశాలలో ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్ అధ్యక్షతన ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ నేరాలు వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. స్నేహం పేరుతో ఇతర విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు, వేధింపులకు గురి చేయడమే ర్యాగింగ్ అని.. దీనిని 1996లో ప్రభుత్వం నిషేధించిందని అన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే మూడేళ్ల శిక్ష పడుతుందన్నారు. అదేవిధంగా గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడడం వల్ల వారి చదువు, భవిష్యత్తు దెబ్బతింటాయన్నారు. డ్రగ్స్ వాడకం ప్లేగు వ్యాధిలా వ్యాపిస్తోందని, దీన్ని నియంత్రించేందుకు అందరూ చైతన్యవంతం కావాలని అన్నారు. ఈ కేసులో నేరం రుజువైతే 20 ఏళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినా, డ్రగ్స్ వాడినా, సరఫరా చేసినా, 100కు డయల్ చేయాలని సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. వీటిని అరికట్టేందుకు విద్యార్థులతోనే కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులు పంపే మెసేజ్‌లకు రెస్పాండ్ కావొద్దని, ఎవరికీ వ్యక్తిగత వివరాలు పంపవద్దని కోరారు. మొబైల్‌కు వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య మాట్లాడుతూ యువత చెడు మార్గంలో పయనించకుండా ఉండేందుకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.

కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణలో డీసీపీ రాజమహేంద్ర నాయక్ మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పడాలని కోరారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ శ్రీకాంత్, అధ్యాపకులు జానీనాయక్, కందకట్ల గణేష్, భూక్య నరేశ్, పావని, సంధ్య, జ్యోత్స్న, ఈజీఎస్ ఎపీఓ రవి, పీడీ శ్రీనాథ్, వీసీ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారుల పొలం బాట



కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లిలో పొలంబాట కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు

- ఎన్‌పీడీసీఎల్‌లో వినూత్న కార్యక్రమాలు
- నాణ్యమైన, మెరుగైన కరెంట్ సరఫరాయే లక్ష్యం
- విద్యుత్ పొదుపు, భద్రతపై రైతులకు అవగాహన
- వినియోగదారుల సహాయ కేంద్రాల ఏర్పాటు
- ఉపకేంద్రాల్లో ఆధునిక టెక్నాలజీతో సేవలకు శ్రీకారం
- జిల్లాలో 77 ఉపకేంద్రాలు - 2,86042 కనెక్షన్లు

జఫర్‌గడ్, ఆగస్టు 9: వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలను అందించేందుకు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ప్రధానంగా రైతుల ఇబ్బందులను తొలగించి నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ఆ శాఖ తాజాగా పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టింది. వ్యవసాయ బావులు, పంపుసెట్ల వద్ద విద్యుత్ సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కరించి మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు జిల్లాలో ఈనెల 1వ తేదీ నుంచి విద్యుత్ అధికారులు పొలాల వెంట పర్యటిస్తున్నారు. వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్ల ఏర్పాటు, వానాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరిస్తున్నారు. జిల్లాలోని 12 మండలాల పరిధిలో మొత్తం 2,86042 విద్యుత్ కనెక్షన్లు ఉండగా ఇందులో గృహాలు 1.69471 కనెక్షన్లు, వాణిజ్యం 19,411, పరిశ్రమలు 2,464, వ్యవసాయం 89, 054, ఇతర 5,642 చొప్పున విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

రైతుల వద్దకు అధికారులు..

సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు విద్యుత్ అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్తున్నారు. ఎస్‌ఈతో పాటు డివిజన్ ఇంజనీర్లు, ఏఈలు, సెక్షన్‌కు చెందిన ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ సిబ్బంది ఆయా గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులను కలుసుకుంటున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లు, వాటిపై కనెక్షన్ల భారం, తరచుగా కాలిపోతున్నాయా..? మరమ్మతులు వస్తున్నాయా..? ట్రాన్స్‌ఫార్మర్‌లకు ఆన్ ఆఫ్ ఏబీ స్విచ్‌ల ఏర్పాటు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ల అవసరం, విద్యుత్ స్తంభాలు విరగడం, వంగిపోవడం, లూజ్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్‌ల గద్దెలు తక్కువ ఎత్తులో ఉండడం. లోవోల్టేజీ, విద్యుత్ సరఫరాలో అంతరాయం వంటి సమస్యలను తెలుసుకుని నమోదు చేసుకుంటున్నారు. అందులో తక్షణమే పరిష్కరించే అంశాలను గుర్తించి అప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు.

నిరీక్షణకు తెర..

గతంలో ట్రాన్స్‌ఫార్మర్‌లు చెడిపోయినా, కాలిపోయినా, స్తంభాలు వంగినా, విరిగినా, వైర్లు కిందికి వేలాడుతున్నా రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారు. పరిష్కారానికి రోజులు పట్టేది. కాని ప్రస్తుతం అధికారుల క్షేత్ర పర్యటన ద్వారా సమస్యల పరిష్కారానికి అవకాశం ఏర్పడింది. రైతుల నిరీక్షణకు తెరపడింది.

రైతులకు అవగాహన..

పంపుసెట్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని, తద్వారా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులైనపుడు మోటార్లు కాలిపోకుండా రక్షణగా ఉంటుందని, విద్యుత్ ఆదా అవుతుందని అన్నదాతలకు చెబుతున్నారు. బావులు, పంపుసెట్ల వద్ద స్టాటర్లు, ఫ్యూజులు, ఇతరత్రా వాటికి ఇనుప డబ్బాలు వినియోగించవద్దని, ప్లాస్టిక్ డబ్బాలనే వాడాలని సూచిస్తున్నారు.



బచ్చన్నపేట మండలం బండ నాగారంలో పొలంబాటలో పాల్గొన్న ఎస్ఈ వేణుమాధవ్

సహాయ కేంద్రాల ఏర్పాటు..

వినియోగదారుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు జిల్లాలో నూతనంగా విద్యుత్ సెక్షన్ కార్యాలయాల్లో వినియోగదారుల సహాయ కేంద్రాల (కన్స్యూమర్ రిసెప్షన్ డెస్క్) ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయ సమయంలో ఏఈ, లేదా సబ్ ఇంజనీర్, ఉద్యోగ సిబ్బంది అందుబాటులో ఉండి వినియోగదారుల సమస్యలను స్వీకరించి రసీదులను జారీ చేస్తారు. దీంతో వినియోగదారుడికి సమయం, శ్రమ, ఖర్చు ఆదా అవడమే కాకుండా సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉంటుంది. జిల్లాలో మొత్తం 20 సెక్షన్‌లు, 77 విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ఉన్నాయి.

సబ్‌స్టేషన్లలో ఆధునిక టెక్నాలజీతో సేవలు..

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లలో రియల్ టైం మానిటరింగ్ అండ్ కంట్రోలింగ్ టెక్నాలజీ (ఆర్‌టీఎంఏసీటీ) అనే ఆధునిక సాంకేతిక విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. దీనివల్ల ఇప్పటి వరకు సబ్‌స్టేషన్లలో ఆపరేటర్లు చేసే పనులను ఇకనుంచి ఈ సాంకేతిక యంత్రం చేస్తుంది. సబ్‌స్టేషన్‌లో ఏ ఫీడర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినా వెంటనే తెలిసిపోతుంది. పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలో రఘునాథ్‌పల్లి మండలం నిడిగొండ, చిల్పూరు మండలం చిన్నపెండ్యాల సబ్‌స్టేషన్లలో ఈ సాంకేతిక యంత్రాలను ఏర్పాటు చేశారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్‌స్టేషన్లలో ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

ఇది నిరంతర ప్రకియ..

- టి.వేణుమాధవ్, ఎస్ఈ, జనగామ



పొలం బాట అనేది నిరంతర ప్రక్రియ. ఇందులో విద్యుత్ అధికారులు, సిబ్బంది నేరుగా రైతుల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. ట్రాన్స్‌ఫార్మర్‌లపై ఓవర్‌లోడ్, స్తంభాలు వంగిపోవడం, విరిగిపోవడం, లూజ్ లైన్లు, వైర్లకు పొదలు అల్లుకోవడం, విద్యుత్ సరఫరాలో అంతరాయం వంటి సమస్యలను పరిష్కరిస్తారు. వినియోగదారుల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి వాటిని త్వరిగతిన పరిష్కరించేందుకు కొత్తగా జిల్లాలోని 20 సెక్షన్‌లలో వినియోగదారుల సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశాం. అంతేకాకుండా ఆధునిక సాంకేతికతతో మానవ రహిత సేవలకు గాను ప్రయోగాత్మకంగా జిల్లాలోని నిడిగొండ, చిన్నపెండ్యాల సబ్‌స్టేషన్‌లలో ఆర్‌టీఎంఏసీటీ యంత్రాలను ఏర్పాటు చేశాం.

బిల్లుల కోసం
రోడ్డెక్కిన పాడి రైతులు

- అరగంట పాటు జాతీయరహదారిపై రాస్తారోకో
- ఇరువైపులా నిలిచిన వాహనాలు
- శాంతింపజేసిన పోలీసులు



జాతీయ రహదారిపై పాల డబ్బాలతో రాస్తారోకో చేస్తున్న పాడి రైతులు

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 9: మూడు నెలలుగా బిల్లులు రాకపోవడంతో విజయ డెయిరీకి సంబంధించిన పాడి రైతులు రోడ్డెక్కారు. అధికారులకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిలుపూరు, ఘన్‌పూర్, జఫర్‌గడ్ మండలాలకు చెందిన పాడి రైతులు శుక్రవారం ఘన్‌పూర్ బస్టాండ్ వద్ద జాతీయ రహదారి రాస్తారోకో చేశారు. పాలక్యాన్‌లను రోడ్డుపై పెట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ రహదారిపై బైఠాయించడంతో రహదారికి ఇరువైపులా కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వివిధ సొసైటీల అధ్యక్షులు మాట్లాడుతూ మూడు నెలలుగా విజయ డెయిరీ వారు బిల్లులు చెల్లించడం లేదన్నారు. ఘన్‌పూర్ పాలకేంద్రానికి సంబంధించి ఇప్పటికే రూ.1.80 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తాము ఫైనాన్స్‌లో లోన్ తీసుకొని పశువులను కొనుగోలు చేశామని, ఇపుడు కిస్తీలు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పశువులకు దాణా కూడా పెట్టలేకపోతున్నామని, పరిస్థితి ఇలాగే ఉంటే డెయిరీ ఫామ్‌లను ఎత్తివేసే దుస్థితి వస్తుందని అన్నారు. ఓ వైపు ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని, పాడి పరిశ్రమను బలోపేతం చేస్తామని చెబుతూ మరోవైపు విజయ డెయిరీ రైతులకు బిల్లులు పెండింగ్‌లో పెట్టడం సరికాదన్నారు. తమ సమస్యను అనేకమార్లు సంబంధిత అధికారులకు, ఎమ్మెల్యేలకు, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని, ఒకటి రెండు రోజులలో బిల్లులు చెల్లించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా, విషయం తెలుసుకున్న సీఐ జి.వేణు అక్కడికి చేరుకొని రైతులతో చర్చించారు. జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

కార్యక్రమంలో వివిధ సొసైటీల అధ్యక్షులు సాదం రమేష్, వడ్లూరి వెంకటాద్రి, గోడిశాల వెంకటయ్య, ముగిగెల వెంకన్న, గోనెల నాగరాజు, ఈర్ల రాజయ్య, లక్ష్మారెడ్డి, అంజి రెడ్డి, వెంకటేష్, జి.కుమార్, కాసాని నాగరాజు, కత్తుల రాజు, చొక్కం రాములు, పండుగ రవి, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరు 15లోపు స్థానిక ఎన్నికలు

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 9: అక్టోబరు 15లోపు రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు ఉంటాయని, అందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తన క్యాంపు కార్యాలయం ఎదుట పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అవినీతి రహిత పాలనను అందించడమే ధ్యేయమన్నారు. డివిజన్ కేంద్రంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఇప్పటికే స్థల పరిశీలన చేశామన్నారు. ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి నవాబుపేట రిజర్వాయర్ వరకు ఉన్న మెయిన్ కెనాల్‌లో పూడికతీత, లైనింగ్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఆశ్వరావుపేట కుడికాలువ ద్వారా రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాల మీదుగా జీడికల్ వరకు సాగునీరు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ.104 కోట్లతో వేలేరు, చిలుపూరు మండలాల పరిధిలో ఎత్తిపోతల పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి ప్రపోజల్స్ పంపించామన్నారు. మొదటి విడతలో రాష్ట్రంలో 25 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్‌లను ఏర్పాటుకు సిద్ధమైందని, అందులో ఒకటి ఘన్‌పూర్‌కు మంజూరైందని తెలిపారు. త్వరలోనే అధికారులతో కలిసి పల్లెల్లో పర్యటిస్తానని, ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఇందుకు సంబంధించి త్వరలోనే షెడ్యూల్‌ను ప్రకటిస్తానన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ ప్రెసిడెంట్, జిల్లా, మండలాల అధ్యక్షులుగా పోటీచేసే వారి నామినేషన్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. నాయకులందరూ ఒకమాటపై ఉండి మండల సమన్వయ కమిటీ ద్వారా ఒక వ్యక్తిని యువజన కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రతిపాదించాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, జూలకుంట్ల శిరీష్ రెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కట్ట మనోజ్ రెడ్డి, మారుజోడు రాంబాబు, మామిడాల లింగారెడ్డి, బానోతు రాజేష్‌నాయక్, చాడ రాజ్‌కుమార్, అంబటి కిషన్‌రాజ్, బూర్ల శంకర్, నాగరబోయిన యాదగిరి, పోగుల సారంగపాణి, పోలెపల్లి రంజిత్ రెడ్డి, నీలం యువరాజ్, దిలీప్ రెడ్డి, బస్వగాని అనిల్‌గౌడ్, రాపోలు శివచరణ్ రెడ్డి, రజాక్‌యాదవ్, గన్ను నర్సింహులు, పాల్గొన్నారు.

కూతురు సహా జర్నలిస్టు ఆత్మహత్య

- హనుమకొండలోని తన ఆఫీసులో ఉరేసుకున్న యోగిరెడ్డి
- భార్య కుటుంబసభ్యులు, తోటి జర్నలిస్టుల కన్నీరు




కూతురు ఆద్యరెడ్డితో జర్నలిస్టు యోగిరెడ్డి (ఫైల్)

బాలసముద్రం, ఆగస్టు9: ఓ యూట్యూబ్ చానల్ జర్నలిస్టు తన కూతురుతో కలిసి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన హనుమకొండ బాలసముద్రంలో శుక్రవారం జరిగింది. సుబేదారి సీఐ సత్యనారాయణరెడ్డి, స్థానికులు, తోటి జర్నలిస్టులు చెబుతున్న వివరాల ప్రకారం.. జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన గెట్టుకొప్పుల యుగంధర్‌రెడ్డి అలియాస్ యోగిరెడ్డి (36) పలు యూట్యూబ్ చానళ్లలో పనిచేశాడు. అయితే ప్రస్తుతం అతడు పనిచేస్తున్న ఓయూట్యూబ్ వారు ఇటీవల అతడిని ఉద్యోగం నుంచి తొలగించారని, ఆ అవమానానికి ఆర్థిక ఇబ్బందులు తోడయ్యాయని, దాంతోనే యోగిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని అనుమానిస్తున్నారు. మూడు రోజుల క్రితం బాలసముద్రంలోని ఏకశిల పార్కు సమీపంలోని తన ఆఫీసులోని కంప్యూటర్లను తీసేశాడని చెబుతున్నారు. కూతురు అంటే ఎంతో ప్రేమ ఉన్న యోగిరెడ్డి.. తాను చనిపోతే తన కూతురు ఆద్యరెడ్డి (10)భవిష్యత్ ఎలా ఉంటుందోనన్న ఆందోళనతోనే కూతురుకు కూడా ఉరేసి.. తాను ఉరేసుకున్నాడని చెబుతున్నారు. అయితే ఉదయం ఇంటినుంచి కూతురిని తీసుకెళ్లిన యోగిరెడ్డి సాయంత్రానికి కూడా ఇంటికి రాకపోవడం, పలుమార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చిన భార్య స్వప్న ఆఫీసు వద్దకు వెళ్లి చూడగా కూతురు సహా యోగిరెడ్డి ఉరేసుకుని కనిపించడంతో ఆమె నిర్ఘాంతపోయారు. ఇద్దరినీ అలా

» మిగతా 8వ పేజీలో...

ALL TIME CLASSIC MOVIE



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.00,6.00,9.30

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30am
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
తారకరామ 70 - కాచిగూడ 8.00,11.15,2.30,6.00,9.30

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 7.45,11.30,2.45,6.30,9.45
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 7.30,11.45,2.45,6.45,9.45
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 8.00,11.30,2.45,6.30,9.30
అర్జున్ 70 - కూకట్‌పల్లి 7.30,11.45,2.45,6.45,9.45
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 6.00,9.15

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



PVR నెక్స్ట్‌గెలేరియా - పంజాగుట్ట 10.15am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.55am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40am
PVR ఐనాక్స్ - మూసారాంబాగ్ 11.05am
PVR ఎస్2 - వరంగల్ 4.40pm
PVR మేజిక్ - నిజామాబాద్ 5.20pm

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

SUPER HIT నేడే చూడండి



ONE MEDIA THRO GANESH BHARI 9296509333

SUPER HIT నేడే చూడండి



ఆరాధన 70ఎంఎం - తార్నాక 2.00,9.00

GLOBAL CINEMAS RELEASE

సఖీ సేవలను మహిళలు ఉపయోగించుకోవాలి

న్యూశాయంపేట, ఆగస్టు 9: సఖీ సెంటర్ సేవలను మహిళలు ఉపయోగించుకోవాలని సఖీ సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి అన్నారు. న్యూశాయంపేటలోని ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం సఖీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ ప్రిన్సిపాల్ సరోజ, టీచర్లు సరళ, సౌందర్య, మహేశ్వరి, అంబప్రసాద్, చంద్రమోహన్, నరసింహారావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఆరాధన 70ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,6.00

SHIVA SAI FILMS THRO NTR CINEMAS 9030161717




దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (రేపటి నుండి)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

RUSHIKESHWAR FILM DISTRIBUTORS 9849076540

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల

Paid Premier Shows on 14/8/2024 at 7.05pm (Booking Open Shortly)



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 7వ వారం



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70 - సికింద్రాబాద్ | వెంకటరమణ వ్యాపి - కాచిగూడ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | సృష్ణ 35 ఎ/సి - కాటెదాన్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అకడమిక్ డీఎంఈ రాజీనామా!

- ఆ పోస్టు తనకొద్దంటూ సర్కారుకు శివరాంప్రసాద్ లేఖ
- కొత్త వైద్య కళాశాలలకు అనుమతులు తేవాల్సిందేనని ఉన్నతాధికారుల ఒత్తిడి!
- అది భరించలేకనే తప్పుకొన్న శివరాం?

హైదరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వైద్యవిద్య అకడమిక్ సంచాలకుడు డాక్టర్ శివరాంప్రసాద్ తన పదవికి రాజీనామా చేశారు. తనను ఆ పోస్టు నుంచి తప్పించాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశారు. తాను అకడమిక్ డీఎంఈగా విధులు నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నానని లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. వైద్యవిద్య సంచాలకుల పరిధిలో జరిగిన సాధారణ బదిలీల కంటే ముందే ఆయన సర్కారుకు రాజీనామా లేఖను పంపినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత కొద్ది రోజులుగా ఆయన డీఎంఈ కార్యాలయానికి కూడా రావడం లేదు. వైద్యవిద్య అకడమిక్ సంచాలకుడిగా తీవ్రమైన పనిభారం, ఉన్నతాధికారుల ఒత్తిడి తట్టుకోలేకనే ఆ పోస్టు నుంచి తప్పుకొన్నారని శివరాంప్రసాద్ సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం కొత్తగా 8 వైద్య కళాశాలల్లో ఈ ఏడాది నుంచి ప్రవేశాలను చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ, అధ్యాపకులు, సౌకర్యాల లేమి కారణంగా 8 కాలేజీలకు జాతీయ వైద్య మండలి అనుమతి ఇవ్వలేదు. దీనిపై డీఎంఈ కార్యాలయం అప్పీలుకు వెళ్లగా.. నాలుగింటికి అనుమతులు వచ్చాయి. మరో నాలుగు పెండింగ్‌లో ఉన్నాయి. ఎలాగైనా సరే వాటికి అనుమతులు తీసుకురావాల్సిందేనని ఉన్నతాధికారులు డీఎంఈ కార్యాలయంపై ఒత్తిడి తీసుకొచ్చారు. అది భరించలేకనే ఆయన అకడమిక్ డీఎంఈ పదవి నుంచి వైదొలగినట్లు తెలుస్తోంది.

ప్రాణం తీసిన ఇన్‌స్టా స్నేహం

- ప్రేమ పేరిట యువకుడి వేధింపులు.. బీఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య


తేజస్విని (ఫైల్)

గుమ్మడిదల, ఆగస్టు 9: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన వ్యక్తితో చేసిన స్నేహం ఓ యువతి ప్రాణాలు తీసింది. ప్రేమ పేరుతో ఆ యువకుడి వేధింపులు భరించలేక ఓ బీఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. తమ ఇంటి భవనంపై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. దోమడుగు గ్రామానికి చెందిన రాజు, సోనీ దంపతులకు ఓ కుమారుడు, కుమార్తె తేజస్విని(20) ఉన్నారు. బీఫార్మసీ సెకండియర్ చదువుతున్న తేజస్వినికి అదే గ్రామానికి చెందిన శ్రీహరి కొద్ది రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. కొద్ది రోజుల తర్వాత తనను ప్రేమించాలని, పెళ్లి చేసుకోవాలని శ్రీహరి వేధించడం మొదలుపెట్టాడు. ఇదే విషయమై తేజస్విని కుటుంబసభ్యులను కూడా బెదిరించాడు. దీంతో తేజస్విని ఇంట్లో నాలుగు రోజుల క్రితం కూడా గొడవ జరిగింది. ఈ క్రమంలో శ్రీహరి వేధింపులు తాళలేకపోయిన తేజస్విని గురువారం రాత్రి తమ ఇంటి భవనం మూడో అంతస్తు నుంచి దూకేసింది. రక్తపుమడుగులో పడి ఉన్న తేజస్విని‌ని కుటుంబసభ్యులు హుటాహుటిన సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా అక్కడ మరణించింది.

పీర్జాదిగూడ కార్పొరేషన్ హస్తగతం

పీర్జాదిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఖాతాలోకి మరో మునిసిపల్ కార్పొరేషన్ చేరింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డిపై కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం నగర పాలక మండలి సమావేశం జరిగింది. మొత్తం 26 మంది కార్పొరేటర్లు ఉండగా.. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 21 మంది ఓటు వేశారు. దీంతో మేయర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లుగా ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి ప్రకటించారు. త్వరలోనే మేయర్ ఎన్నికకు తేది ఖరారు అయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు కొనసాగిన అరాచక పాలనకు తెరపడిందని అన్నారు. కాంగ్రెస్‌కు చెందిన 12వ డివిజన్ కార్పొరేటర్ అమర్‌సింగ్‌ను తమ మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు.

పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థి మృతి

- అర్ధరాత్రి ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత
- తెల్లవారుజామున ఆస్పత్రికి తరలింపు
- ఒకరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం
- టీచర్ల నిర్లక్ష్యమేనని బంధువుల ఆరోపణ

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 9: అర్ధరాత్రి అస్వస్థతకు గురైన ఇద్దరు గురుకుల విద్యార్థులను తెల్లవారుజామున ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించి ఒకరు మృతి చెందగా.. మరొకరు ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంపులోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఎలమాడల అనిరుధ్ (11), జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన మొండి మోక్షిత్ గురుకులంలో ఆరోతరగతి చదువుతున్నారు. వీరిద్దరూ గురువారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి నిద్రపోయారు. అయితే అర్ధరాత్రి సమయంలో అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో పీఈటీ వెళ్లగా.. కడుపు నొప్పిగా ఉందని అనిరుధ్, మోక్షిత్‌లు తెలిపారు. దీంతో వెంటనే కేర్‌టేకర్‌లు, అనిరుధ్ తల్లికి ఫోన్‌లో సమాచారం ఇచ్చి వారిని కోరుట్ల ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అనంతరం విషమంగా ఉందని తెలపడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే విషయం తెలిసి వైద్యుడు కూడా అయిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్.. విద్యార్థులు పాము కాటుకు గురై ఉండవచ్చని అందుకు తగిన వైద్యం చేయాలని ఆర్మూర్‌లో వైద్యులకు సూచించారు. అక్కడ వైద్యం అందించి నిజామాబాద్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అనిరుధ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మోక్షిత్ పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో చికిత్స అందిస్తున్నారు. ఇటు పాఠశాలలో ప్రార్థనా సమయంలోనే ఆరో తరగతి చదువుతున్న హేమంత్ అనే మరో విద్యార్థి కూడా కళ్లు తిరుగుతున్నాయని కింద పడిపోయాడు. గమనించిన ఉపాధ్యాయులు మెట్‌పల్లి ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా, 2 వారాల క్రితం ముగ్గురు విద్యార్థులు ఇదే విధంగా అస్వస్థతకు గురయ్యారు. వీరిలో చికిత్స అనంతరం ఇద్దరు కోలుకోగా.. 8వ తరగతి చదివే ఆర్.గణాధిత్య (13) మృతి చెందాడు. అయితే వీరు పాము కాటుకు గురైనట్లు సమాచారం.


అనిరుధ్ (ఫైల్)

ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహం..

విద్యార్థి అనిరుధ్ మృతి విషయం తెలిసి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ గురుకులానికి చేరుకున్నారు. విద్యార్థి మృతికి కారణాలేంటని అక్కడి ఉపాధ్యాయులు ప్రశ్నించారు. అయితే తమకేం తెలియదని వారు సమాధానం చెప్పడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు, విద్యార్థుల వరుస మరణాలకు ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో వసతులు సరిగా లేవని.. తమ పిల్లల భద్రత మాటేంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

పూడికతీతతో పూర్వస్థితి

ప్రాజెక్టులకు నష్టం వాటిల్లకుండా పూడిక తీయాలి

- వచ్చే ఇసుకతో ప్రభుత్వానికి ఆదాయం
- మట్టిని రైతులకు ఉచితంగా ఇవ్వాలి
- 14లోగా ప్రతిపాదనలు అందించాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశం


ప్రాజెక్టుల్లో పూడికతీతపై సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం

హైదరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టులకు నష్టం వాటిల్లకుండా పూడికతీత పనులు చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. ప్రాజెక్టుల రక్షణలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ ఉండరాదని స్పష్టం చేసింది. ప్రాజెక్టులకు ఏటా వచ్చే భారీ వరదతోపాటు పూడిక కూడా వచ్చి చేరుతోందని తెలిపింది. దీంతో ప్రాజెక్టుల సామర్థ్యం తగ్గుతున్నందున.. పూడికతీతతో పూర్వస్థితిని పునరుద్ధరించాలని సూచించింది. శుక్రవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఉపసంఘం సమావేశం జరిగింది. పూడికతీతకు ఏయే చర్యలు తీసుకోవచ్చనే దానిపై నీటిపారుదల, మైనింగ్ శాఖలు సమగ్ర నివేదిక రూపొందించి, 14లోగా అందించాలని మంత్రివర్గం ఆదేశించింది. పూడిక వల్ల డ్యామ్ సేఫ్టీ సమస్యలు తలెత్తడంతోపాటు ఆయకట్టు తగ్గిపోతోందని, తాగునీటి అవసరాలపైనా దీని ప్రభావం పడుతుందని మంత్రులు పేర్కొన్నారు. ప్రాజెక్టుల్లో పూడికతీతకు పర్యావరణ అనుమతి అవసరంలేదని కేంద్రం చెప్పినందున..దానికనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. పూడికలో ఇసుక ఉంటే నిర్మాణ అవసరాలకు వినియోగించుకోవాలని, సారవంతమైన మట్టి ఉంటే రైతాంగానికి ఉచితంగా అందించాలని సూచించారు. పూడికను రైతులే స్వయంగా తీసుకెళ్లేలా విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు.

35 టీఎంసీల నిల్వను కోల్పోయాయి!

మహారాష్ట్ర, రాజస్థాన్‌లో వాణిజ్య అవసరాలకు ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాజెక్టుల్లోని పూడికను వినియోగించుకుంటున్నారని అధికారులు మంత్రివర్గ ఉపసంఘానికి తెలిపారు. యంత్రాల సహాయంతో డ్రెడ్జింగ్ చేస్తూ పూడిక తీస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్టు (ఎన్‌హెచ్‌పీ) కింద 14 ప్రాజెక్టుల్లో పూడికపై అధ్యయనం చేయించగా.. 220 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు 35 టీఎంసీల నిల్వను కోల్పోయినట్లు తేలిందని నివేదించారు. ఏటా పూడిక తీతకు టెండర్లు పిలిచి ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే.. ఇసుక తరలింపుతో ట్యాక్స్, సెస్, జీఎస్టీ, ఇతర రాయల్టీలతో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అన్నారు. పూడిక వల్ల జలాశయాలు ఏటా 0-5 శాతం నిల్వలను కోల్పోతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 25 ఏళ్లకు పైగా నిండిన జలాశయాలున్నాయని, ప్రయోగాత్మకంగా కొన్నింట్లో పూడికతీత చేపట్టి.. ఆ తరువాత మొత్తం 159 జలాశయాల్లో అమలు చేస్తే ప్రయోజనం ఉంటుందని వివరించారు. సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులను మింగుతున్న పూడిక

ఏటా వరదల సమయంలో జలాశయాల్లోకి నీటితోపాటు పూడిక వచ్చిచేరుతుండడంతో ప్రాజెక్టుల సామర్థ్యం ఏయేటికాయేడు తగ్గిపోతోంది. ఈ పూడిక.. ప్రాజెక్టుల ఆయుష్షును కూడా తగ్గిస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్‌ను 1923లో అప్పటి నిజాం ప్రభుత్వం నిర్మించగా.. ఈ ప్రాజెక్టు 1967 నాటికే 52.10 శాతం సామర్థ్యం కోల్పోయింది. అప్పట్లో నిజాంసాగర్‌కు ఎగువన ప్రాజెక్టులే లేకపోవడంతో వచ్చే వరద పూడికతో సహ జలాశయంలో చేరడంతో ప్రాజెక్టు సామర్థ్యం సగానికి పైగా తగ్గింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2016లో నిర్మించిన ర్యాలివాగు సామర్థ్యం 43.30 శాతం మేర తగ్గింది. శ్రీశైలం ప్రాజెక్టు 1976లో అందుబాటులోకి రాగా... 45 ఏళ్లలో పూడిక కారణంగా 29.96 శాతం మేర నీటినిల్వ సామర్థ్యం కోల్పోయింది. ఇక నాగార్జునసాగర్ 23.52 శాతం నిల్వ సామర్థ్యం తగ్గింది. మొత్తంగా రాష్ట్రంలో 929 టీఎంసీల సామర్థ్యం కలిగిన 159 భారీ రిజర్వాయర్లు ఉండగా.. 220 టీఎంసీల సామర్థ్యం కలిగిన 14 ప్రాజెక్టుల్లో పూడికపై అధ్యయనం చేయించారు. ఇందులో ఈ ప్రాజెక్టుల సామర్థ్యం 35 టీఎంసీల మేర కోల్పోయిందని గుర్తించారు. ప్రాజెక్టుల్లో పూడిక చేరకుండా చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నదీ తీర ప్రాంతాలు కోతకు గురికాకుండా మొక్కల పెంపకం వంటి చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ నిపుణులు సూచిస్తున్నా.. ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో వాటిని పూడిక మింగుతోంది. ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన(పీఎంకేఎస్‌వై) మార్గదర్శకాల ప్రకారం ఒక టీఎంసీ సామర్థ్యం కలిగిన రిజర్వాయర్ నిర్మించాలంటే భూసేకరణ, నిర్మాణ ఖర్చులు కలిపి రూ.162 కోట్లు అవుతాయని లెక్క ఉంది. ఈ లెక్కన రాష్ట్రంలో ఎన్‌హెచ్‌పీ కింద అధ్యయనం చేసిన జలాశయాలు రూ.5670 కోట్ల మేర నష్టపోయాయి.

నిర్మల్ వాసి ఆడు జీవితం

- సౌదీలో ఒంటెల కాపరిగా నామ్‌దేవ్
- రక్షించాలంటూ సెల్ఫీ వీడియో
- టీజీఎండీసీ ఛైర్మన్ అనిల్ ట్వీట్‌తో భారత ఎంబసీ స్పందన
- నామ్‌దేవ్ ఆచూకీ గుర్తించిన అధికారులు

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

దళారుల మాటలు నమ్మి భారత్ నుంచి సౌదీ అరేబియా వెళ్లి ఎడారిలో ఒంటెల కాపరిగా పని చేసే ఓ వ్యక్తి దుర్భర జీవితం ఇతివృత్తంగా ఇటీవల ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. తెలంగాణలోని నిర్మల్ జిల్లాకు చెందిన రాథోడ్ నామ్‌దేవ్(51) అనే వ్యక్తి ఆ సినిమాలో మాదిరిగా సౌదీ ఎడారిలో దుర్భర జీవితం గడుపుతున్నాడు. ఈ కష్టాల నుంచి రక్షించండి అని వేడుకుంటూ నామ్‌దేవ్ ఇటీవల సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో పెట్టడంతో ఈ విషయం బయటికొచ్చింది. నామ్‌దేవ్ పెట్టిన వీడియోకు స్పందన రావడంతో అతను స్వదేశానికి వచ్చే అవకాశం కనిపిస్తోంది. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామానికి చెందిన రాథోడ్ నామ్‌దేవ్ పెట్టిన వీడియోకు తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ(టీజీఎండీసీ) ఛైర్మన్ ఈరవత్రి అనిల్ స్పందించారు. నామ్‌దేవ్‌ను సురక్షితంగా స్వదేశానికి చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి, కువైత్‌లోని భారత ఎంబసీ అధికారులను ఎక్స్(ట్విటర్) ద్వారా కోరారు. దీంతో కువైత్‌లోని భారత ఎంబసీ అధికారులు నామ్‌దేవ్‌ను సంప్రదించారు. కువైత్ సరిహద్దులోని సౌదీ అరేబియా ఎడారిలో నామ్‌దేవ్ ఉన్నట్టు గుర్తించారు. చాలా కాలంగా గల్ఫ్‌లో ఉంటున్న నామ్‌దేవ్‌ను అతని యజమాని పది నెలల క్రితం సౌదీలోని ఒంటెల క్షేత్రానికి తరలించినట్టు తెలిసింది. కాగా, సౌదీ, కువైత్‌లోని ప్రవాసీయులు నామ్‌దేవ్‌ను సంప్రదించేందుకు యత్నించగా అతని ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉంది. నామ్ దేవ్‌ను ఏ విధంగా స్వదేశానికి పంపిస్తారో తెలియాల్సి ఉంది.

20 నుంచి బీఈడీ రెండో సెమిస్టర్ పరీక్షలు

కేయూ క్యాంపస్, ఆగస్టు 9: ఆగస్టు 20 నుంచి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో బీఈడీ రెండో సెమిస్టర్ 2023-24 ఏడాది రెగ్యులర్ కోర్సు పరీక్షలు నిర్వహిస్తామని కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ బి.నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 20, 22, 24, 27 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల పరీక్షల జరుగుతాయని తెలిపారు. రెగ్యులర్, ఎక్స్, ఇంప్రూమెంట్ అభ్యర్థుల పరీక్షలకు హాజరుకావాలని తెలిపారు. వివరాలకు https:// kakatiya.ac.in కేయూ వెబ్‌సైట్ చూడలని సూచించారు.

13న జాబ్ మేళా

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 9: ములుగురోడ్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 13న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సీహెచ్.ఉమారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌లోని ఇండస్ట్రియల్ డిటెక్టివ్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీలో సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ జాబ్స్ కోసం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పదో తరగతి, ఆపై క్వాలిఫికేషన్స్ ఉన్న 20 నుంచి 40 యేళ్లలోపు వయస్సు ఉన్న యువకులు జాబ్ మేళాకు హాజరు కావాలని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 13న ఉదయం 11 గంటలకు హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9573885532 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఏజీపీగా సోమయ్య ఎజ్రా శాస్త్రి నియామకం



హనుమకొండ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): అసెస్‌మెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా హైకోర్టు న్యాయవాది హన్మకొండ సోమయ్య ఎజ్రా శాస్త్రిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. హనుమకొండ లష్కర్‌సింగారానికి చెందిన హన్మకొండ సోమయ్య ఎజ్రా శాస్త్రీ ఆదర్శలా కాలేజీలో ఎల్ఎల్‌బీ చేసి 2018లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. అనంతరం హైకోర్టులో సీనియర్ న్యాయవాది పడాల ప్రవీణ్ కుమార్ దగ్గర ప్రాక్టీసు మొదలుపెట్టారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో కొంత కాలం న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు. అనంతరం హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు కొనసాగించారు. చిన్న వయసులోనే ఏజీపీగా నియమితులు కావడంతో ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

పేకాట శిబిరంపై దాడి

వరంగల్ క్రైం, ఆగస్టు 9: కాజీపేట సిద్ధార్థనగర్‌లోని డి.అమర్‌నాథ్ అనే వ్యక్తి నివాసంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడులు చేశరు. రూ.29వేల నగదు స్వాధీనం చేసుకుని ఐదుగురుని అదుపులోకి తీసుకున్నారు. ఐదుగురిని విచారణ నిమిత్తం స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ కె.శ్రీధర్ ధ్రువీకరించారు.

గంజాయి కోసం చైన్‌స్నాచింగ్

- జల్సాల కోసం ముఠాగా ఏర్పడి నేరాలు ● నలుగురు నిందితుల అరెస్టు
- బంగారు పుస్తెల తాడు, ద్విచక్ర వాహనం స్వాధీనం ● సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా


వివరాలను వెల్లడిస్తున్న సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా

మట్టెవాడ, ఆగస్టు 9: గంజాయి, జల్సాల కోసం ముఠాగా ఏర్పడి నేరాలు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నలుగు రు నిందితులను అరెస్టు చేసినట్లు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తెలిపారు. శుక్రవారం వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ.. జూలై 30న మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో కొత్తవాడకు చెందిన వడ్లకొండ వనజ మెడలోని బంగారు చైన్‌ను భూపాలపల్లికి చెందిన బొల్ల అనిల్, మహ్మద్ బాసిత్‌లు లాక్కొని స్కూటీపై భూపాలపల్లికి పరారైనట్టు తెలిపారు. అనిల్, బాసిత్‌లకు వరంగల్ ములుగు రోడ్డు వద్ద ప్రైవేట్ హాస్టల్‌లో షెల్టర్ ఇచ్చిన భూపాలపల్లి జిల్లా పలిమెల మండలానికి చెందిన మహ్మద్ షోయబ్ ఖాన్, చైన్‌స్నాచింగ్‌కు ప్లాన్ వేసిన భూపాలపల్లి రాజీవ్ నగర్‌కు చెందిన మహ్మద్ ఫారూక్‌ఖాన్‌లను శుక్రవారం ములుగురోడ్డు వద్ద పక్కా సమాచారంతో అదుపులోకి తీసు కున్నట్టు వెల్లడించారు. వారిని విచారించగా చైన్‌స్నాచింగ్‌కు పాల్పడినట్టు ఒప్పుకున్నట్లు తెలిపారు. దాంతో వారి నుంచి రెండు తులాల బంగారు పుస్తెల తాడు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకున్నట్లు డీసీపీ వెల్లడించారు.

నిందితులు గతంలో భూపాలపల్లి, వైజాగ్, పరకాల, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు నేరాలకు పాల్పడ్డరన్నారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దే శంతో ముఠాగా ఏర్పడి చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్నట్టు పేర్కొన్నారు. హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి వరంగల్ కొత్తవాడలో మహిళ మెడలోంచి చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డరని తెలిపారు. నిందితులు ఫారూక్‌ఖాన్, మహ్మద్ బాసిత్‌లు గంజాయి స్మగ్లింగ్ చేయడం, గంజాయి సేవించడం బొల్ల అనిల్, మహ్మద్ బాసిత్‌లు ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు పాల్పడిన కేసులలో నిందితులని అనిల్ పరకాల పోలీస్ స్టేషన్ పరిధి చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడని తెలిపారు. వైజాగ్ పరిధిలో గంజాయి కేసులో నిందితుడని డీసీపీ వివరించారు.

చైన్ స్నాచింగ్ నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన మట్టెవాడ సీఐ తుమ్మ గోపి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య, భూపాలపల్లి డీఐ నరేశ్, మట్టెవాడ ఎస్సై విఠల్, సీసీఎస్ ఎస్సై సంపత్, పోలీస్ కానిస్టేబుళ్ళు హరికాంత్, మహ్మద్ అలీ, విజయ్‌కాంత్, మధుసూదన్, తిరుపతయ్య, రాజేందర్ ప్రసాద్, హోంగార్డు నాగేశ్వర్‌రావులను డీసీపీ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్‌లు అభినందించారు. కార్యక్రమంలో ఏసీపీ నందిరాం నాయక్, ఇన్‌స్పెక్టర్ గోపి, అబ్బయ్య, పాల్గొన్నారు.

ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

- కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ● కేయూలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం


కేయూలో రిజిస్ట్రార్ మల్లారెడ్డితో ఆదివాసీ ప్రొఫెసర్లు, విద్యార్థులు

కేయూ క్యాంపస్, ఆగస్టు 9: ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ఉద్బోధించారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సెనెట్ హాల్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సంబురాలు నిర్వహించారు. కేయూ మొదటి గేటు నుంచి అడ్మినిస్ట్రేటీవ్ బిల్డింగ్ వరకు ఆదివాసీ కల్చరర్ ర్యాలీ, పతాకావిష్కరణ , జ్యోతి ప్రజ్వలన, సాంస్కృతిక సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేయూ సెనెట్ హాల్‌లో కేయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంపన్నమైనది ఆదివాసీ సంస్కృతి అని చెప్పారు. సంస్కృతి పుట్టింది ఆదివాసీల నుంచే అని చెప్పారు. వర్సిటీ పరిధిలో 50 ఆదివాసీ ప్రాంతాలున్నాయని చెప్పారు. వర్సిటీ ఆదివాసీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. ఆదివాసీ విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని అన్నారు. వ్యవసాయమే కాకుండా ఇతర రంగాల్లో ప్రవేశించి నిపుణులుగా ఎదగాలని అకాంక్షించారు.

విశిష్ట అతిథిగా హాజరైన ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.భిక్షపతి రావు మాట్లాడుతూ.. ఆదివాసీలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అన్నారు. మన పూర్వీకులు సంప్రదాయ పద్ధతులతో వ్యాధులు, రోగాల నివారణ చేశారని అన్నారు. ఆదివాసీలు విద్యపైన దృష్టి సారించాలని అన్నారు. చదువుకున్న ప్రతీ ఒక్క ఆదివాసీ తోటివారిలో విద్యపై అవగాహన కల్పించి వారిని అభివృద్ధి పథంలోకి తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. రిటైర్డు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సారయ్య దొర మాట్లాడుతూ.. ఆదివాసీలు మూలాలను మరవద్దని అన్నారు. శాస్త్రీయమైంది ఆదివాసీల గోత్ర వ్యవస్థ అని చెప్పారు. భావాలు, ఉద్దేశాలు మంచిగా ఉండాలని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా 90దేశాల్లో ఆదివాసీలున్నాయని చెప్పారు. 30 ఏళ్లగా ఆదివాసీలు అనేక సాంస్కృతిక పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసీల్లో అవగాహన రావాలన్నారు. ఆదివాసీల అభివృద్ధికి నిధుల కేటాయింపు పెరగాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆదివాసీ యువత సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వాసం ఆనంద్ కుమార్, రవి, కుమారస్వామి, రాజేశ్, సురేందర్, సాయి, తాటి అనిల్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖలో బదిలీలు

6బి కేటగిరీలో ఆలయాల్లో ఇద్దరు ● 6ఏ కేటగిరీ గుడుల్లో ఆరుగురు

హనుమకొండ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): దేవాదాయ శాఖలో ఉమ్మడి జిల్లా పరిధిలో జరిగిన బదిలీల్లో మొత్తం 8మంది ఉద్యోగులకు స్థాన చలనం జరిగింది. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ పరిధిలోకి వచ్చే 6బీ కెటగిరీకి వచ్చే దేవాలయాల నుంచి ఇద్దరు, రీజినల్ జాయింట్ కమిషనర్ పరిధిలోకి వచ్చే 6ఏ దేవాలయాల్లో ఆరుగురికి బదిలీలు జరిగాయి. 6బి కేటగిరీ కింద వరంగల్‌లోని కట్టమల్లన్న దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మహిపాల్ వరంగల్ ఉర్సు ప్రాంతంలోని నాగేశ్వరాలయానికి, అక్కడ పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్యాంసుందర్ కట్టమల్లన్న గుడికి బదిలీ అయ్యారు. నాగేశ్వరాలయంలో పనిచేస్తున్న కార్యనిర్వహణాధికారి (ఈవో) కమల రిటైరయ్యారు. ఆమె స్థానంలో వరంగల్ దుర్గేశ్వరాలయం ఈవో ప్రసాద్‌ను నాగేశ్వరాలయం ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు అప్పగించారు. కాగా 6ఏ కేటగిరి కింది వేయిస్తంభాలగుడిలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్ ఐనవోలుకు బదిలీ అయ్యారు. ఐనవోలు ఆలయంలో పనిచేసే .జూనియర్ అసిస్టెంట్ మధుకర్ వేయిస్తంబాల గుడికి వచ్చారు. కొత్తకొండ ఆలయంలో పనిచేసే సంజీవరావు ఐనవోలుకు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేసిన నారాయణ కొత్తకొండకు వచ్చారు. వరంగల్ బట్టలబజార్‌లోని రామలింగేశ్వరాలయం ఈవో వెంకట్రావు హసన్‌పర్తిలోని ఎర్రగట్టు వెంకటేశ్వరాలయానికి, అక్కడ ఈవోగా పనిచేస్తున్న కిషన్‌రావు వరంగల్ స్టేషన్ రోడ్డులోని కాశీవిశ్వేరాలయానికి స్థాన చలనం జరిగింది.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 9: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 12న స్పాట్ అడ్మిషన్ల క్యాంపు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలీసెట్-2024లో అర్హత సాధించిన విద్యార్థులతో పాటు అర్హత సాధించని విద్యార్థులు సైతం ఈ నెల 11 వరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఖాళీగా ఉన్న 7 సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉండదని ఆయన స్పష్టం చేశారు. స్పాట్‌కు హాజరయ్యే విద్యార్థులు వారి ఒరిజినల్, జీరాక్స్ సెట్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన కోరారు.

వర్సిటీ అనుమతిలేని కళాశాలల్లో చేరొద్దు

కేయూ క్యాంపస్, ఆగస్టు 9: కాకతీయ యూనివర్సిటీ అనుమతి లేకుండా నడుస్తున్న కళాశాలల్లో విద్యార్థులు అడ్మిషన్ల పొందవద్దని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విద్యార్థులకు సూచించారు. వర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు పొందుతున్న విద్యార్థులు కళాశాల అఫ్లియేషన్‌ను చూసుకోవాలని, ఆయా వివరాలు వర్సిటీ డీన్, కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కార్యాలయంలోనూ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలు పేరు, అడ్రస్, మేనేజ్‌మెంట్ మార్చుకుని వర్సిటీ అనుబంధం ఉన్నట్లు తప్పుడు సమాచారంతో కొన్ని కళాశాలలు అడ్మిషన్లు చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. తప్పుడు కళాశాలల్లో చేరిన విద్యార్థులకు వర్సిటీకి ఎలాంటి సంబంధం ఉండదని హెచ్చరించారు.

బయోటెక్నాలజీలో ప్రసన్నకుమార్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్, ఆగస్టు 9: రంగారెడ్డి జిల్లా మెయినాబాద్ చైతన్య డీమ్డ్ టుబీ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం పరిశోధకుడు ప్రసన్నకుమా ర్ టీపీ డాక్టరేట్ సాధించారు. ఈ మేరకు శుక్రవారం చైతన్య డీమ్డ్ వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎం.జగదీశ్వర్ ప్రసన్నకుమార్‌కు డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. 'మైక్రోబియల్ ప్రొఫైలింగ్ ఆఫ్ జీవామృతం అండ్ అపిమైజేషన్ స్టడీస్ ఆఫ్ ఫర్మెంటేషన్ పారామీటర్స్ ఫర్ ది మాస్ ప్రొడక్షన్ ఆఫ్ బయోఫర్టిలైజర్' అనే అంశంపై చైతన్య టూబీ డీమ్డ్ వర్సిటీ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ మురళీకృష్ణ పర్యవేక్షణలో ప్రసన్నకుమార్ పరిశోధన పూర్తి చేశారు. ప్రసన్నకుమార్ టీపీ అంతర్జాతీయ, జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు. డాక్టరేట్ సాధించిన ప్రసన్నకుమార్ వీసీలు డాక్టర్ సీ.హెచ్.వి పురుషోత్తమ్ రెడ్డి, ప్రొఫెసర్ జి.దామోదర్, చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డి, రీసర్చ్ డీన్ ప్రొఫెసర్ టి.క్రిష్టోఫర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవీందర్‌తో పాటు పలువురు అభినందించారు.

అర్హులందరికీ రుణమాఫీ



సమావేశంలో మాట్లాడుతున్న కడియం

జనగామ రూరల్, ఆగస్టు 9: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పలు కారణాలతో రుణమాఫీ కాని రైతులతో కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్కాపూర్‌లో మూడు వేల మందికి పైగా రైతుల సమస్యలను పరిష్కరించామన్నారు. ఆధార్ నెంబర్‌తో సొసైటీల వద్ద తీసుకున్న రుణాలతో ఏర్పడిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మూడో విడత రుణమాఫీ వచ్చే లోపు సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు అంగులం కూడా అక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు స్థలాలను గుర్తించాలన్నారు. ఘన్‌పూర్‌లో పబ్లిక్ పార్కు, మోడల్ మార్కెట్‌నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, ఆర్డీవోలు వెంకన్న, కొమురయ్య, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

కూతురు సహా జర్నలిస్టు ఆత్మహత్య

(5వ పేజీ తరువాయి)

చూసిన ఆమె కన్నీరుమున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ రెడ్డి, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనకు గల కారణాలు తెలుసుకుంటున్నారు.

జర్నలిస్టుల సంతాపం..

యువజర్నలిస్టు యోగిరెడ్డి కూతురుతో కలిసి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో తోటి జర్నలిస్టులు విషాదంలో మునిగిపోయారు. ఘటనా స్థలానికి చేరుకున్న కొందరు జర్నలిస్టులు కన్నీరు పెట్టుకున్నారు. పోలీసులు యోగిరెడ్డి కుటుంబసభ్యులకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు.

కుక్కల దాడిలో పలువురికి గాయాలు

లింగాలఘణపురం, ఆగస్టు9: మండలంలోని నెల్లుట్ల గ్రామంలో వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి. వీధుల్లో స్వైరవిహారం చేస్తూ పెద్దా చిన్నా తేడాలేకుండా దాడులకు పాల్పడుతున్నాయి. శుక్రవారం గ్రామానికి చెందిన లీల అనే మహిళ ఉదయం కూరగాయలకోసం బయటకు వెళ్తుండగా కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. ఆసంఘటన నుంచి తేరుకోక ముందే అదే గ్రామంలో రెండున్నరేళ్ల చిన్నారి నూకల మల్లిక, నాలుగేళ్ల బాలుడు గొరిగె సాక్షిత్ వీధిలో ఆడుకుంటుండగా గుంపులు గుంపులుగా వచ్చిన కుక్కలు ఒక్కసారిగా దాడికి దిగాయి. దీంతో ఇద్దరు చిన్నారులు కుక్కకాటుకు గురై గాయాలపాలయ్యారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బర్ల మల్లయ్యపై సైతం దాడి చేసి గాయపరిచాయి. కాగా వీధుల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న కుక్కల ఆగడాలను నివారించేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైభవంగా నాగుల పంచమి వేడుకలు



కూనూరు శ్రీనాగేంద్ర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



స్టేషన్‌ఘన్‌పూర్ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

జఫర్‌గడ్, ఆగస్టు 9: నాగుల పంచమి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఏటా శ్రావణమాసంలోని అమావాస్య తరువాత ఐదవ రోజు శుక్లపంచమి నాడు ఈ పండుగ జరుపుకుంటారు. ఈ ఏడాది శ్రావణమాసంలో మొదటి శుక్రవారం నాడు నాగపంచమి రావడం ఎంతో విశేషమని పండితులు చెబుతున్నారు. నాగపంచమిని పాములను గౌరవించడానికి, పాము కాటు నుంచి రక్షించడానికి జరుపుకుంటారు. నాగదేవతను పూజించిన వారికి ఏడాది పొడవునా ఎలాంటి సమస్యలు రాకుండా, తమ కోరికలన్నీ నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఈ పర్వదినం పాములలో ఉన్న శక్తి, ప్రాముఖ్యతను గుర్తు చేయడమే కాకుండా, అన్ని జీవుల్లోని దైవత్వాన్ని గుర్తించడానికి భక్తులను ప్రోత్సహిస్తుంది. జఫర్‌గడ్ శివాలయం, కూనూరులోని శ్రీనాగేంద్రస్వామి ఆలయం, తదితర గ్రామాల్లోని ఆలయాలకు భక్తులు చేరుకుని నాగుపాము విగ్రహాలకు, క్షీరాభిషేకం, పుట్టల వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. పాలు, పండ్లు, గుడ్లతో పాటు పెరుగు, అన్నం, నిమ్మకాయ, వేప. దోసకాయలతో కలిపిన ఓ ప్రత్యేకమైన వంటకాన్ని. నైవేద్యంగా సమర్పించారు. భక్తి శ్రద్ధలతో ఉపవాసాలను పాటించారు.

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రామలింగేశ్వరాలయంలో, శివునిపల్లి నగరేశ్వరాలయంలో ఉదయం నుంచే భక్తులు పూజలు చేయడానికి బారులు తీరారు. భక్తి శ్రద్ధలతో పుట్టల్లో పాలు పోసి పూజాదికలు వేద పండితుల నేతృత్వంలో ఆచరించారు. కుటుంబ సభ్యులను, పిల్లా పాపలను చల్లగా చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పూజారులు రామలింగయ్య, టి.శ్రీనివాస్, ప్రవీణ్, మోహన్ శర్మ, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కె.సతీష్, సునిత, ఈశ్వర్ ప్రసాద్, ఎ.సంధ్య, వేణు, వాణి, ఐలయ్య, దేవకి, రాజేశ్వరి, శివ పాల్గొన్నారు.

నర్మెట: నాగుల పంచమిని మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో శివునికి ప్రత్యేక పూజలు చేశారు. మండలకేంద్రంలోని శివాలయంలో మహిళలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం పుట్టల్లో నాగమయ్యకు పాలు, పండ్లు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. తమ కుటుంబాలు చల్లగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మహిళలు రంగరాజు సునిత, గంగం లత, గుర్రాల పద్మ, తీగుళ్ల అండాలు, పిన్నోజు కావ్య, యెలగొండ సునిత, మల్లమ్మ, బండి కవిత, పులి సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ కల్చరల్: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాగులపంచమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు వేకువజామునే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టల వద్ద పాలు పోసి, గుడ్డును నైవేద్యంగా సమర్పించి నిండు ముత్తయిదువలా ఉండాలని నాగన్నను వేడుకున్నారు. జిల్లా కేంద్రంలోని బాలాజీనగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయం, నల్ల పోచమ్మ దేవాలయం, సాయిబాబా దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయాల్లో భక్తుల సందడి కనిపించింది.

బచ్చన్నపేట: నాగుల పంచమి సందర్భంగా పుట్టల వద్ద, ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ నైవేద్యాలతో తరలివెళ్లి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండేలా దీవించమంటూ వేడుకున్నారు. మార్కండేయ ఆలయంలో నాగదేవత విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి పూజలు చేశారు. పలు ఆలయాల్లో కుంకుమార్చనలు నిర్వహించారు.

కొనసాగుతున్న వనమహోత్సవం



జనగామ మండలం చౌడారం కేజీబీవీలో మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్,



కొడకండ్ల బస్టాండ్ ఆవరణలో మొక్క నాటుతున్న డీఆర్డీవో వసంత

జనగామ రూరల్, ఆగస్టు 9: వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం జనగామ మండలం చౌడారం కేజీబీవీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారికి రుచికరమైన భోజనం అందజేయాలని, అప్పుడే వారి మేధో ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డీఈవో కె.రాము తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని డీఆర్‌డీవో వసంత అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం ఆమె విద్యార్థులతో కలిసి మొక్కను నాటారు. నాటిన ప్రతీ మొక్కను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రవీందర్, ఎంపీడీవో నాగశేషాద్రి సూరి, ఏపీవో ఎస్. కుమార స్వామి, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నర్సింలు,బీట్ ఆఫీసర్ అఖిలేష్, టీఏ యాకయ్య, కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు. టీజీఆర్ఎస్ పాఠశాలలో పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రవణ్‌కుమార్, ఏఎస్ఐ రమేశ్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

జఫర్‌గడ్: మండలంలోని తిడుగు జడ్పీ హైస్కూల్‌లో తహసిల్దార్ శంకరయ్య మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ చైతన్యులై ఉద్యమంలా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు, కార్యదర్శి, విద్యార్థులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, శివునిపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీపాద మధుసూదన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల పాటు వివిధ గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఈవోలు తిరునగరి శ్రీకాంత్, సత్యనారాయణ, ఏపీఓ ప్రేమయ్య, టీఏ జాంబ, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రవి, చంద్రశేఖర్, జీపీ సిబ్బంది శ్రీనివాస్, వేల్పుల స్వామి పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండలం వడ్డిచర్ల సబ్‌స్టేషన్‌లో ఎన్‌పీడీసీఎల్ జనగామ డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ మొక్కలను నాటారు. వనసంపద పెంచే పనిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఈ శంకరయ్య, లైన్ ఇన్‌స్పెక్టర్ నర్సింహస్వామి, లైన్‌మెన్లు నర్సయ్య, భాస్కర్, జేఎల్ఎం సురేశ్‌నాయక్, రాము పాల్గొన్నారు.

చిలుపూర్: మండలంలోని మల్కాపూర్, కొండాపూర్, చిలుపూర్, వెంకటాద్రిపేట, పల్లగుట్ట, కృష్ణాజీగూడెం, గార్లగడ్డ, ఫతేపూర్ గ్రామాల్లో శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతీఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ఇంటి ఆవరణతో పాటు, పొలం గట్లపై మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల జీపీ సెక్రటరీలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: మండలంలోని ఆలీంపూర్‌లో జడ్పీ సీఈవో సరిత మొక్కలు నాటారు. బచ్చన్నపేటలో హోమ్‌స్టెడ్ కింద నాటిన మొక్కలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్లు, రైతు వేదికల వద్ద కిచెన్ గార్డెన్‌లను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, ఎంపీడీవో మల్లిఖార్జున్, మాజీ ఎంపీటీసీ ఎండీ మసూద్, వివిధ శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్‌కు ఏపీకే ఫైల్

(5వ పేజీ తరువాయి)

వచ్చింది. దాన్ని ఓపెన్ చేయడంతో తన ఫోన్‌లో ఉన్న డేటా అవతలి వ్యక్తికి చేరిపోయింది. అదే రోజు రాత్రి అతడి అకౌంట్ నుంచి రూ.7 లక్షలు మాయమయ్యాయి. తిరిగి శుక్రవారం రూ.4.21లక్షలు ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. విషయం తెలుసుకున్న రామేశ్వర్ బ్యాంకు నుంచి స్టేట్‌మెంట్ తీసుకొని పోలీసులకు, సైబర్ క్రైం విభాగానికి ఫిర్యాదు చేశారు. కాగా స్టేట్‌మెంట్‌లో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసుకున్న వ్యక్తి పేరు రాహుల్ అని, అకౌంట్ నంబరు 3961765965 అని ఉందని, కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ

జనగామ రూరల్, ఆగస్టు 9: జనగామ సీఐగా పి. దామోదర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2009లో కరీంనగర్ జిల్లా ఎల్లరెడ్డిపేటలో ఆయన మొదటి పోస్టింగ్ కాగా, 2017లో సీఐగా పదోన్నతి పొంది హుజూరాబాద్ టౌన్ సీఐగా పనిచేశారు. తరువాత కరీంనగర్ త్రీ టౌన్, మల్యాలలో సీఐగా పని చేశారు. జూలై 26న వరంగల్ కమిషనరేట్ సీసీఎస్ విభాగానికి బదిలీ కావడంతో అక్కడి నుంచి జనగామకు వచ్చారు.

ఎమ్మార్పీఎస్ సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జనగామ రూరల్, ఆగస్టు 9: ఎస్సీ వర్గీకరణకు ఇటీవల సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు నివ్వడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఫైసా రాజశేఖర్, రాగాళ్ల ఉపేందర్, గందమల్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

చిలుపూర్, ఆగస్టు 9: చిన్నపెండ్యాలలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగపురి భాగ్యమ్మ (68) అనే వృద్ధురాలు మృతి చెందింది. బ్యాంకు కాలనీలో నివాసముంటున్న తన వ్యక్తిగత పని నిమిత్తం నేషనల్ హైవే రోడ్డు దాటుతుండగా డీసీఎం వ్యాన్ ఢీకొట్టి వెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ భాగ్యమ్మను కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మృతిచెందింది. ఆమె భర్త గతంలోనే మృతి చెందగా, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. చిలుపూర్ ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు..

స్టేషన్‌ఘన్‌పూర్: ఆత్మహత్యయత్నానికి పాల్పడిన మోతె కిరణ్ (23) అనే యువకుడు చికిత్సపొందుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డివిజన్ కేంద్రానికి చెందిన మోతె కిరణ్ ఈ నెల 7వ తేదీన మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. దీంతో తల్లి మందలించినందుకు మనస్తాపంతో ఇంట్లో ఉన్న ఎలుకల మందు తాగాడు. కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా చికిత్సపొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. సీఐ వేణు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య

జఫర్‌గడ్, ఆగస్టు 9: మండలంలోని కూనూరులో కాసాని రాజు (40) అనే వ్యక్తి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వేలేరు మండలం రాయిగూడెంకు చెందిన రాజుతో కూనూరుకు చెందిన సకినాల హైమకు సుమారు 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వివాహంతోనే అత్తగారింటికి ఇల్లరికం వచ్చాడు. వ్యవసాయంతో పాటు గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొద్ది కాలంగా మద్యానికి అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో ఏ జరిగిందో తెలియదు కాని, శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. ఆయనకు భార్య, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి విచారణ జరుపుతున్నారు.

పీఏసీఎస్ మాజీ చైర్మన్ మృతి

బచ్చన్నపేట, ఆగస్టు 9: బచ్చన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ చైర్మన్ దొంతుల రాజు (65) శుక్రవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజు హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన భార్య మూడేళ్ల క్రితమే మృతి చెందగా, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. టీడీపీ వీరాభిమానిగా ఉన్న రాజు 1998 నుంచి 2005 వరకు పీఏసీఎస్ చైర్మన్‌గా పనిచేశారు. ఆయన మృతి పట్ల గ్రామ ప్రజలు తీవ్ర సంతాపం తెలిపారు.

కలప లారీ పట్టుకున్న పోలీసులు

బచ్చన్నపేట, ఆగస్టు 9: అక్రమంగా కలపను నరికి లారీలో నింపుతున్న సమాచారం అందుకున్న బచ్చన్నపేట ఎస్ఐ సతీష్ లారీని పట్టుకుని ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. మండలంలోని నారాయణపూర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా చింత చెట్లను కొట్టి చౌటుప్పల్‌కు చెందిన లారీలో నింపుతుండగా ఎస్ఐ పట్టుకున్నారు. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వటంతో జిల్లా అధికారి కొండల్‌రెడ్డి ఆదేశాల మేరకు సెక్షన్ ఆఫీసర్ రమేశ్, బీట్ ఆఫీసర్ ధర్మరాజు లారీని, కర్రను స్వాధీనపర్చుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని తెలిపారు.

ప్రశంసలు అందుకున్న రేఖాచిత్రం



మంత్రి సీతక్కకు తన ఆర్ట్‌ను అందిస్తున్న రేఖ

బచ్చన్నపేట, ఆగస్టు 9: ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర కళా గ్యాలరీలో ట్రైబలోగ్రఫీ పేరుతో గిరిజన ఫొటో ప్రదర్శన ప్రారంభమైంది. ఇందులో బచ్చన్నపేట మండలం బండనాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి రాములు కూతురు ఇజ్జగిరి రేఖ వేసిన గిరిజన మహిళ ఆర్ట్ ప్రతీ ఒక్కరిని ఆకర్షించింది. రాష్ట్ర మంత్రి సీతక్క ప్రశంసలు కురిపించింది. ఆ చిత్రాన్ని తాను ఇంటికి తీసుకెళతానని చెప్పటంతో రేఖ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. బీటెక్ పూర్తి చేసిన రేఖ ప్రస్తుతం ఆర్ట్, సివిల్స్‌కు ప్రిపేరవుతోంది. ప్రతీ పాఠశాలలో కళలకు సంబంధించిన గ్యాలరీని ఏర్పాటు చేయాలని మంత్రిని రేఖ కోరటంతో సానుకూలంగా స్పందించారు.

పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలి



జెండాను ఆవిష్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శివరాజ్ యాదవ్

జనగామ రూరల్, ఆగస్టు 9: పార్టీ కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పని చేయాలని జిల్లా అధ్యక్షుడు శివరాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎంసీహెచ్‌లో గర్భిణీలు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత సభ్యత్వాలు కలిగిన ఏకైక సంఘం యూత్ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ అహర్నిశలు కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో సర్వల నర్సింగ రావు, చెంచారపు బుచ్చిరెడ్డి, లింగాల నర్సిరెడ్డి, లక్ష్మి నారాయణ, వంగాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల అధ్యక్షులు పోచంపల్లి నాగరాజు పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ పార్టీలో యువజనుల పాత్ర ఎంతో కీలకమన్నారు. యువజన కాంగ్రెస్ నుండి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలో ఎంతో మంది కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లారి పృథ్వి రాజ్ యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వడ్డేపల్లి జానీ, పుల్ల విక్రమ్, వరుణ్, బాలు, మహేష్, శేఖర్ పాల్గొన్నారు.

పోలీసులు లంచాలకు మరిగారు

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



న్యాయవాదులకు మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యే పల్లా

జనగామ రూరల్, ఆగస్టు 9: భద్రత కల్పించాల్సిన పోలీసులే లంచాలకు మరిగి ప్రజలను వేధిస్తున్నారన్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. న్యాయవాది దంపతులు అమృతరావు, కవితపై దాడి చేసిన పోలీస్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు నాలుగో రోజూ విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. వారికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్న తనపైనే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, సామాన్య ప్రజలను ఇంకెంత వేధిస్తున్నారో అని అసహనం వ్యక్తం చేశారు. దొంగలను, దోపిడీదారులను పట్టుకోమని పోలీసులను పెడితే పోలీసులే దొంగలుగా మారి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆరోపించారు. న్యాయవాదులపై దాడికి పాల్పడిన పోలీసులను బదిలీ చేయడం కాదు.. ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రావెల రవి, పసూల ఏబెల్, తిప్పారపు విజయ్, తదితరులు పాల్గొన్నారు.